www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 364 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23,సోమవారం,మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 364 | Rangareddy | Editor : Yela Purushotham | 23,Monday,March,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# నగరనిజం జిల్లా అనుబంధం

## తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్

● ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) మార్చి 22ఖమ్మం : తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ హాజరయ్యారు . వారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది . ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీలు ఒకే వేదికలో పాల్గొనటం విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగం మరియు అన్ని వివరాలు తెలుసుకోవటనికి చక్కని అవకాశం అని అన్నారు . మారుతున్నా కాలాన్ని బట్టి విద్యార్థులు కోర్స్ ఎన్నుకోవడం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు . ఈ కార్యక్రములో ఐసిఎఫ్ఏఐ మల్లారెడ్డి , కేఎల్ యూనివర్సిటీ , ఏఎంఐటివై పిపిఎస్ యు ఎన్ ఐ ఎం ఎస్ యూనివర్సిటీ తో పాటు పాలు యూనివర్సిటీలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమములో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు తారక్ గౌడ్ , కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్నకుమార్ , అమరగని వెంకట్ గౌడ్ , నాగరాజు గౌడ్ , గణేష్ నాయక్ , వెంకీ నాయుడు , మురళి , శ్రీనివాస్ గౌడ్ , శ్యామ్ రెడ్డి , వట్టికొండ శ్రీనివాస్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు విద్యావంతులు పాల్గొన్నారు .

## జననేత తోడుపునూరి శివ రామకృష్ణ ఘనంగా జన్మదిన వేడుకలు

● అన్నాదానంతో సేవా స్ఫూర్తి చాటిన 31వ వార్డ్ యువత- ప్రజలతో కలిసి ఉత్సాహంగా వేడుకలు



మెదక్ బ్యూరో :22 మార్చ్ :నగర నిజం :31వ వార్డ్ కౌన్సిలర్ తోడుపునూరి శివ రామకృష్ణ జన్మదిన వేడుకలు వార్డ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జననేత జన్మదినాన్ని పురస్కరించుకుని వార్డ్ యువత సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పురం వెంకటనారాయణ, కొండా శ్రీనివాస్, కార్తీక్ కుమార్, భరత్, సాయి, యశ్వంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అభిమానులు, వార్డ్ ప్రజలు భారీగా హాజరై జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలతో జరిపిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## మంద లింగం సేవలు మరువలేనివి : ఎమ్మార్పీఎస్



ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) : దళిత ఉద్యమ నాయకుడు మంద లింగం అందించిన సేవలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ పేర్కొన్నారు. యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన దళిత ఉద్యమ నాయకుడు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంద లింగం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆదివారం విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద లింగం యొక్క భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంద లింగం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, ప్రజా ఉద్యమానికి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. లింగం ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని గుర్తు చేశారు. మంద లింగం అందరితో ప్రేమతోనూ, ఆప్యాయతతోని పలకరించే వాడని గుర్తు చేశారు. నిజంగా ఆయన మరణం తమ హృదయాలను ఎంతో కనచివేసిందన్నారు. మంద లింగం కుటుంబ సభ్యులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని తెలిపారు. మంద లింగం ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మస్కు యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతుళ్ళ సాయిలు, జోగు అంజయ్య, మస్కు మహేందర్, మస్కు శరణం, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ టెక్ కంపెనీ వాయు కాలుష్యం తో తీవ్ర ఇబ్బందులు



● కంపెనీ వదులుతున్న కాలుష్యం పై చర్యలు తీసుకోవాలి

● పడాలపల్లి గ్రామస్తుల ఆవేదన

మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్. తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లి గ్రామ సమీపంలో ఉన్న గ్రీన్ టెక్ కంపెనీ వారు కాలుష్యపు పొగ భారి స్థాయిలో భారీ గొట్టాల ద్వారా గాలిలోకి వదులుతున్నారు. దీని ద్వారా వాయు కాలుష్యం ఏర్పడడంతో పడాలపల్లి గ్రామస్తులకు ఊపిరితిత్తుల వ్యాధులు వివిధ రకాల వ్యాధులు ప్రబలి దావఖానాల వెంట వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో పడాలపల్లి గ్రామస్తులు యువకులు కంపెనీ వద్దకు వెళ్లి ఇంతటి భారీ స్థాయిలో పొగ రావడంతో గ్రామంలోని మాకు శ్వాసకోశ వ్యాధులు ప్రబలి ఆరోగ్యానికి ఇబ్బందులు ఏర్పడతాయని కంపెనీ యాజమాన్యంతో తెలియజేయడం జరిగింది. మరియు గ్రామంలోని పశువులు వాయు కాలుష్యం ఏర్పడి చనిపోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో చిన్నారులు, వృద్ధులు వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీ వారు వదులుతున్న వాయు కాలుష్యం రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామప్రజలు కంపెనీ యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

మొయినాబాద్, మార్చి 22 (నగర నిజం): రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న ప్రహరీ గోడను ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన హైదరాబాద్–బీజాపూర్ రహదారి మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగికి చెందిన వల్లబొద్దు విజయ్ కుమార్ (54) వృత్తి సరోజినీ కంటి ఆసుపత్రిలో వార్డు బాయ్ గా పనిచేస్తున్నాడు. ఇటీవలే మూడు సంవత్సరాల క్రితం మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో భార్య ఇద్దరు కొడుకులతో నివాసం ఉంటున్నాడు. ఆదివారం పనిపై బయటకు వెళ్లిన విజయ్ కుమార్ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తిరిగి నార్సింగి నుండి అమ్డాపూర్ గ్రామానికి వస్తున్న సమయంలో మార్గ మధ్యలోని వీఆర్కే కళాశాల చేరుకోగా.. ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వీఆర్కే కళాశాల ప్రహరీ గోడను ఢీకొట్టింది. ప్రమాదంలో విజయ్ కుమార్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అన్నదాతకు రేవంత్ సర్కార్ భరోసా-జెల్లపల్లి నరేందర్



● 9000 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ కృతజ్ఞతలు



రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి):అన్నదాతల సంక్షేమానికి రేవంత్ రెడ్డి సారద్యంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ప్రకటించారు. ఈ మేరకు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 9000 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నరేందర్ కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడానికి కృషి చేస్తుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే అనేక పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. తాజాగా అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివారం నాడు సిద్దిపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో 9000 కోట్ల రైతు భరోసా నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని నరేందర్ విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారని నరేందర్ గుర్తు చేశారు. ఆర్థిక భారం మోయలేకుండా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రెండు లక్షల మేర రైతుల పంట రుణాల మాఫీ, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని మర్చిపోరాదని ఆయన గుర్తు చేశారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9000 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో అన్నదాతల కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తోందని జెల్లపల్లి నరేందర్ అభిప్రాయపడ్డారు.

# మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి మాతృవియోగం

- గుండెపోటుతో తుది శ్వాస విడిచిన గడ్డం చంద్రకళ
- చంద్రకళ ఆకస్మిక మరణం పట్ల పలువురు నేతల సంతాపం
- నేడు ఫిలింనగర్ మహాప్రస్థానంలో చంద్రకళ అంత్యక్రియలు



రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి):చేవెళ్ల నియోజకవర్గం మాజీ పార్లమెంట్ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం రంజిత్ రెడ్డి తల్లి ఆఖస్మిక మరణం చెందారు. ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో గడ్డం చంద్రకళ మృతి చెందడంతో మాజీ ఎంపీ గడ్డం రంజిత్ కుమార్ రెడ్డి ఇంట్లో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. మరోవైపు గడ్డం రంజిత్ రెడ్డి తల్లి ఆఖస్మిక మరణం పట్ల వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తల్లి గడ్డం చంద్రకళ ఆదివారం మధ్యాహ్నం ఉన్నట్లుండి తీవ్ర అనారోగ్యానికి గురై ఆఖస్మిక మరణం చెందారు. గడ్డం చంద్రకళకు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో పాటు గడ్డం రవీందర్ రెడ్డి, గడ్డం రమేష్ రెడ్డి అనే ముగ్గురు సంతానం ఉన్నారు. అనారోగ్యంతో మృత్యువాత పడ్డ గడ్డం చంద్రకళ అంత్యక్రియలు నేడు జూబ్లీహిల్స్ ఫిలింనగర్ లోని మహాప్రస్థానంలో నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అభిమానుల సందర్శనార్థం గడ్డం చంద్రకళ పార్థివ దేహాన్ని జూబ్లీహిల్స్ లోని గడ్డం రంజిత్ రెడ్డి నివాసంలో ఉంచారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జూబ్లీహిల్స్ ఫిలింనగర్ లోని మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

- **గడ్డం చంద్రకళ మృతి పట్ల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పార్టీ నేతల దిగ్భ్రాంతి**

చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తల్లి గడ్డం చంద్రకళ ఆకస్మిక మరణం పట్ల రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, కొడిగంటి చంద్రారెడ్డి, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు రంజిత్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్,రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఆర్ రేఖ గణేష్ గుప్తా, చెన్నం అశోక్, వై కుమార్, మహమ్మద్ జహంగీర్ భాయ్, బండి శ్రీకాంత్ యాదవ్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ తదితర నేతలు సైతం గడ్డం చంద్రకళ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కాసువాగు భూముల వ్యవహారంలో తనపై వస్తున్న ఆరోపణలు నిరాదారం: బిజెపి నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్



నాదర్గుల్ డివిజన్ మార్చి 22 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్‌గుల్ 'కాసువాగు' భూ వ్యవహారంలో తనపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని నిమ్మల రవికాంత్ గౌడ్ స్పష్టం చేశారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్దేశపూర్వకంగానే తనను అభాసుపాలు చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ కాసువాగు భూములకు, తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.నాదర్‌గుల్‌కు చెందిన మంత్రి మహేష్, చిర్ర రాజు, బోడమోని భాస్కర్ అనే వ్యక్తులు రైతులకు వెన్నుపోటు పొడిచారని రవికాంత్ గౌడ్ ఆరోపించారు. కాసువాగు భూములకు సంబంధించి రైతులు ఎవరూ ధర్నాలు గానీ, చర్చలు గానీ చేయకుండా చూసుకుంటామని సదరు వ్యక్తులు రైతులకు తెలియకుండానే 'కోహినూర్' సంస్థతో రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆయన వెల్లడించారు. వీటికి సంబంధించిన ఆధారాలను ఆయన ఈ సందర్భంగా మీడియాకు ప్రదర్శించారు."కాసువాగుకు సంబంధించిన ఏ ఒక్క రైతును కూడా మేము మోసం చేయలేదు. రైతుల శ్రేయస్సు కోరే వ్యక్తులం మేము. కానీ, స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు సంస్థలతో చేతులు కలిపి రైతులను వంచిస్తున్నారు" అని రవికాంత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసువాగు భూములకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## లక్ష్ బ్లూబెల్స్ పాఠశాలలో ఘనంగా రోబోటిక్స్ ఎక్స్‌పో




**ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) : తుర్కయంజాల్‌లోని లక్ష్ బ్లూబెల్స్ హైస్కూల్‌లో ఆదివారం 'రోబోటిక్స్ ఎక్స్‌పో 2026' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ మరియు యుగ్‌మైండ్స్ సహకారంతో జరిగిన ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ సొంత చేతులతో తయారు చేసిన వినూత్న రోబోటిక్ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక పరిజ్ఞానం మరియు వారు ప్రాజెక్టులను వివరించిన తీరు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి రాంబాబు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతపై ఆసక్తిని పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.**

# పటాన్‌చెరు 'శిశు విహార్'లో నిబంధనల ఉల్లంఘన




- **మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు!**
- **అనుమతి ఏడో తరగతి వరకే.. నిర్వహణ పదో తరగతి వరకు!**
- **ఆటస్థలం లేదు.. ఫైర్ సేఫ్టీ నిల్..**
- **నిలువు దోపిడీ చేస్తున్న స్కూల్ యాజమాన్యం**

నగర నిజం ప్రతినిధి విజయ్ సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మార్చి 22: పటాన్‌చెరు పట్టణంలోని 'శిశు విహార్' పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు మాత్రమే బోధన సాగించేందుకు అనుమతులు ఉన్నప్పటికీ, అందుకు విరుద్ధంగా 8, 9, 10 తరగతులను అక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోంది.

- **మండల విద్యాధికారి మౌనం.. మామూళ్ల మత్తులోనా?**

పాఠశాలలో సాగుతున్న ఈ అక్రమ విద్యా వ్యాపారంపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, సంబంధిత మండల విద్యాధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్కూల్ యాజమాన్యం ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ, కళ్లముందే నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హైస్కూల్ తరగతులు నడుస్తున్నా ఏ అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- **సౌకర్యాలు శూన్యం..ఫీజుల బాదుడు అదనం!**

అనుమతులు లేని హైస్కూల్ తరగతులే కాకుండా, కనీస వసతుల విషయంలోనూ ఈ పాఠశాల వెనుకబడి ఉంది. విద్యార్థులకు ఆడుకోవడానికి ఆటస్థలం లేకపోవడం,అగ్నిప్రమాదాలు సంభవిస్తే ప్రాణరక్షణ కల్పించే ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం గమనార్హం. ఇవేమీ పట్టించుకోని యాజమాన్యం, ఫీజుల వసూలులో మాత్రం విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటోంది. అక్రమంగా నిర్వహిస్తున్న తరగతులకు సైతం వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తోంది.


- **తక్షణమే స్పందించాలి:**

జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, పటాన్‌చెరు శిశు విహార్ స్కూల్‌పై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతి లేని తరగతులను వెంటనే రద్దు చేసి, ఫైర్ సేఫ్టీ లేని పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కూడా విచారణ జరపాలని కోరుతున్నారు.

# ఐసీఏఆర్-సీఆర్ఐడీఏలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు







హైదరాబాద్, 22 మార్చి (నగర నిజం) : హైదరాబాద్‌లోని ఐసీఏఆర్–సీఆర్ఐడీఏలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని "నీరు మరియు లింగ సమానత్వం" ఇతివృత్తంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాటర్‌షెడ్ ఆర్గనైజేషన్, ఇండియన్ సొసైటీ ఆఫ్ డ్రైలాండ్ అగ్రికల్చర్, ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్స్ తెలంగాణ చాప్టర్ సంయుక్తంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం మార్చి 22న నిర్వహించే ఈ దినోత్సవం ద్వారా మంచినీటి ప్రాముఖ్యతను తెలియజేయడం, నీటి వనరుల సుస్థిర వినియోగంపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈసారి "నీరు మరియు లింగ సమానత్వం" అంశంతో నీటి లభ్యత, మహిళల జీవితాలపై ప్రభావం గురించి ప్రత్యేకంగా చర్చించారు. సురక్షితమైన నీరు, పారిశుధ్యం అందుబాటులో లేకపోతే మహిళలు, బాలికలు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిథిగా విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్ తివారీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయంలో నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై రైతు ర్యాలీ నిర్వహించారు. రైతులు, మహిళా రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ప్రారంభంలో డిఆర్ఎం విభాగాధిపతి డాక్టర్ కె.వి.రావు అతిథులకు స్వాగతం పలికి, ప్రపంచ నీటి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఈశ్వర్ కాలే గ్రామాల్లో నీటి పొదుపు చర్యలు, నీటి బడ్జెటింగ్ విధానాలపై వివరించారు.డైరెక్టర్ వి.కె. సింగ్ నీటి వినియోగాన్ని మెరుగుపరచేందుకు చెరువుల వినియోగం, సూక్ష్మ నీటిపారుదల, సౌరశక్తి వినియోగం వంటి పద్ధతులను వివరించారు. భూగర్భ జలాల అభివృద్ధికి వనరుల మ్యాపింగ్, రీఛార్జింగ్ విధానాల ప్రాముఖ్యతను డాక్టర్ ఎస్.ఎస్. విట్టల వివరించారు.డాక్టర్ అరుణ్ తివారీ వాటర్‌షెడ్ అభివృద్ధి, భూగర్భ జలాల పునరుజ్జీవనం, వాతావరణ మార్పులకు తట్టుకునే నీటి నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎం. కోదండ రెడ్డి స్థానిక సాంకేతికతలు, వనరుల పరిరక్షణ పద్ధతులను రైతులకు చేరవేయడంలో ఐసీఏఆర్–సీఆర్ఐడీఏ పాత్రను ప్రశంసించారు. సుస్థిర వ్యవసాయానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇస్తోందని తెలిపారు. రైతుల ఉత్పాదకత పెంపులో నీటి సమర్థ వినియోగం అత్యవసరమని, మహిళా రైతుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో నీటి సంరక్షణలో విశేష కృషి చేసిన గ్రామాలు, ప్రగతిశీల రైతులకు అవార్డులు ప్రదానం చేశారు. వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది రైతులు పాల్గొన్నారు.



నగరనిజం

23 సోమవారం,మార్చి,2026

# యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్స్‌లో సింగిల్స్, డబుల్స్‌లో మెయిన్ డ్రాలోకి వేణు ముప్పాల ప్రవేశం







హైదరాబాద్/నగర నిజం : జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వేణు ముప్పాల యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2025-26లో పురుషుల సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో క్వాలిఫికేషన్ రౌండ్ల ద్వారా మెయిన్ డ్రాలోకి ప్రవేశించి విశేష ప్రతిభ కనబరిచారు.పురుషుల సింగిల్స్ క్వాలిఫికేషన్ ఫైనల్లో, వేణు ముప్పాల తమిళనాడు క్రీడాకారుడు శివ శంకర్ పై 57 నిమిషాల పాటు సాగిన ఉత్కంఠభరిత మూడు సెట్ల పోరులో విజయం సాధించారు. మొదటి సెట్ను 15-9 తేడాతో గెలిచిన వేణు, రెండో సెట్ను 12-15తో కోల్పోయినా, మూడో సెట్లో 15-11తో గెలిచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు.పురుషుల డబుల్స్‌లో, వేణు ముప్పాల జ్ఞాన ప్రసాద్ రెడ్డితో జతకట్టి నాలుగు సంవత్సరాల కృషికి ఫలితంగా ముఖ్యమైన విజయాన్ని అందుకున్నారు. క్వాలిఫికేషన్ ఫైనల్లో మహారాష్ట్ర టాప్ సీడ్ జోడీ సచిన్ భారతి, కౌశిక్ వర్తక్‌లపై మొదటి సెట్ను 13-15తో కోల్పోయినా, అనంతరం 15-10, 15-13తో తిరిగి గెలిచి 74 నిమిషాల పోరులో మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు.సింగిల్స్ మరియు డబుల్స్ రెండు విభాగాల్లో క్వాలిఫికేషన్ నుంచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించడం ఒక అరుదైన, విశిష్టమైన సాధనగా నిలిచింది.మిక్స్‌డ్ డబుల్స్‌లో వేణు ముప్పాల కర్ణాటకకు చెందిన శికా లాంబ్‌తో కలిసి పోటీ పడి, క్వాలిఫికేషన్ ఫైనల్లో చంద్ చావత్, మధుస్మిత జోడీపై మొదటి సెట్ను 15-13తో గెలిచినప్పటికీ, తరువాతి సెట్లను 11-15, 13-15తో కోల్పోయి తృటిలో మెయిన్ డ్రాను కోల్పోయారు.వేణు ముప్పాల జాతీయ స్థాయి క్రీడాకారుడు మరియు మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్‌గా, భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నారు.

# ఉప్పల్‌లోని భవ్యాస్ కిచెన్ క్యాటరింగ్ లో రుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఐటమ్స్ లభ్యం





మన్సూరాబాద్/నగర నిజం : ఉప్పల్ లోని భవ్యాస్ కిచెన్ క్యాటరింగ్, కే.బి.కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు కే.భరత్, కే.జయ వైష్ణవి అండ్ పవన్ బాబు మోహన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపులో భవ్యాస్ కిచెన్ రుచికరమైన వంటకాలను అందరికీ అందజేశారు. ఈ హెల్త్ క్యాంప్ ను సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మణరావు మాట్లాడుతూ మావద్ద సరి కొత్త రుచితో అన్ని రకాలైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఐటమ్స్ లభిస్తాయని అన్నారు. క్యాటరింగ్ కూడా చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఎక్కడికైనా తాము క్యాటరింగ్ చేస్తామని తెలిపారు. ఒక్కసారి మా భవ్యాస్ కిచెన్ వంట రుచి చూస్తే మళ్లీ మళ్లీ తమ క్యాటరింగ్ ఆర్డర్ చేస్తారని అది మా గ్యారెంటీ అని హామీ ఇచ్చారు. కావున ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 8185901821 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.




# వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




కర్మన్ ఘాట్/నగర నిజం :కర్మన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు శనివారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం, తంబోలా గేమ్స్ గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వనిత విభగ్ గ్లోబల్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి నీల, గ్లోబల్ సెక్రటరీ కాలకొండ వసంతి, గ్లోబల్ ట్రెజరర్ శివ నీరజ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ఎప్పుడు మహిళా చైతన్యం కోసం కృషి చేస్తుందని దానికి అనుగుణంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాకు ఎల్ల వేళల ప్రోతహిస్తున్న ఫౌండేషన్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలు ఇంత విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఫౌండేషన్ తరఫున ఎన్నో సేవ కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేసారు. అందరికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది మహిళలు,నాయకులు పాల్గొన్నారు.

# రిస్క్ లెస్ ప్లాటింగ్ ప్రాజెక్ట్స్‌తో ఆకట్టుకుంటున్న మయూక ఇన్ఫ్రా డెవలపర్స్, అన్వయ విల్లాస్




కర్మన్ ఘాట్, 22, మార్చి (నగర నిజం) : కర్మన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ మహిళా దినోత్సవ వేడుకల్లో కోకాపేట్ ప్రాంతానికి చెందిన మయూక ఇన్ఫ్రా డెవలపర్స్, అన్వయ విల్లాస్ సంయుక్తంగా తమ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన సందర్శకులు ప్రాజెక్టులపై ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా మయూక ఇన్ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ వల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ వద్ద రిస్క్ లేని ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా శంకరపల్లి ప్రాంతంలో ప్లాటింగ్ ప్రాజెక్టులు ఉండగా, విల్లాస్, అపార్ట్మెంట్స్, ఇన్వెస్టర్ ప్రాజెక్ట్స్, గ్రోత్ ప్రాజెక్ట్స్ కూడా అందిస్తున్నామని వివరించారు. ఇప్పటికే అనేక ప్రాజెక్టులు పూర్తికి చేరుకున్నాయని వెల్లడించారు. ప్రజలకు భవిష్యత్‌లో అభివృద్ధి సాధించే ప్రాజెక్టులను అందించడం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8121748850 నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మయూక ఇన్ఫ్రా డెవలపర్స్ సోలో ఎండి శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు 'ఉగాది పురస్కారాలు - 2026'

## ఏప్రిల్ 5, 2026లోగా దరఖాస్తుకు చివరి తేదీ






అమరావతి/హైదరాబాద్, మార్చి 22 (నగర నిజం): ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను 'ఉగాది పురస్కారాలు' అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ప్రతిభావంతులైన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 40 విభాగాల్లో 50 మంది జర్నలిస్టులను ఎంపిక చేయనుండగా, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు కేటాయించినట్లు వెల్లడించారు. జర్నలిస్టులను కేవలం నిరసనలు, పోరాటాలకు మాత్రమే పరిమితం చేయకుండా వృత్తిపరంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 2023లో ఈ అవార్డులను



ప్రారంభించామని చెప్పారు. గత మూడేళ్లుగా గుంటూరు, విజయవాడ నగరాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ వంటి ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలు అందజేశామని గుర్తుచేశారు. ఈసారి కూడా అదే స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాలు రాజకీయంగా విడిపోయినా జర్నలిస్టులు మాత్రం ఒక్కటిగానే ఉన్నారని, "మేమంతా తెలుగు జర్నలిస్టులమే" అన్న భావనతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని రంగనాయకులు అన్నారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్టులకు ఈ అవార్డులు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, హనుమంతాచారి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జల శ్రీనివాస్, మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. పురస్కారాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, ఆసక్తి గల జర్నలిస్టులు ఏప్రిల్ 5, 2026లోగా దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# నాగోల్‌లో బాబాయ్ హోటల్ ఘనంగా ప్రారంభం








నాగోల్, 22 మార్చి (నగర నిజం) : నాగోల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబాయ్ హోటల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు, యువత, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి హోటల్‌ను ప్రారంభించారు. అనంతరం అతిథులు హోటల్‌ను సందర్శించి ఏర్పాటు చేసిన వసతులు, శుభ్రత ప్రమాణాలను పరిశీలించి ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన తినుబండారాలు అందించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు.హోటల్‌లో ఉదయం అల్పాహారం నుంచి రాత్రి భోజనం వరకు వివిధ రకాల వంటకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ఆనందంగా భోజనం చేయగలిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. తక్కువ ధరల్లో మంచి నాణ్యతతో ఆహారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, పలువురు రుచికరమైన వంటకాలను ఆస్వాదించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాగోల్ ప్రాంతంలో ఈ హోటల్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు, ఎల్బీనగర్ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ చింతల అరుణా, సురేందర్ యాదవ్ పాల్గొని హోటల్ ప్రారంభోత్సవాన్ని అభినందించారు.



# షాద్ నగర్ క్రిస్టియన్ కాలనీలో గ్రౌండ్ వాటర్ పొల్యూషన్

**నీటి కోసం పోరాటం చేస్తున్న ప్రజలు**

**అపరిశుభ్రత నీటితో అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన**

**గ్రౌండ్ లెవెల్ పొల్యూషన్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**




షాద్ నగర్ 22 మార్చి (నగర నిజం) : మున్సిపల్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో భూగర్భ జలాల కలుషితంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తూ సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం...క్రిస్టియన్ కాలనీలో గ్రౌండ్ వాటర్ పూర్తిగా కలుషితం కావడంతో తాగునీరు మాత్రమే కాదు, రోజువారీ అవసరాలకే కూడా అనుకూలంగా లేకపోయింది.గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చివరకు మీడియాను ఆశ్రయించారు. మిషన్ భగీరథ నీరు కేవలం రెండు గంటలు మాత్రమే రావడంతో సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయంగా బోరు నీటిని ఏర్పాటు చేసుకుందామని అనుకుంటే అది పూర్తిగా పొల్యూషన్ తో కెమికల్ రసాయనాలతో అనారోగ్యాలకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితం సజావుగా సాగాలంటే స్వచ్ఛమైన నీరు అవసరం.కానీ ప్రస్తుతం మాకు లభిస్తున్న నీరు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలుషిత నీటిని ఉపయోగించడం వల్ల చర్మవ్యాధులు, జ్వరాలు వంటి సమస్యలు పెరిగిపోయాయని వారు చెబుతున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాయని,చికిత్స ఖర్చులు భరించలేని స్థితికి చేరుకున్నామని తెలిపారు.మధ్యతరగతి కుటుంబాలు తమ సంపాదనలో పెద్ద భాగాన్ని ఆరోగ్య పరిరక్షణకే ఖర్చు చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వాగ్దానాలు చేస్తూ తరచూ వస్తారని, కానీ గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికే ఈ సమస్య క్రిస్టియన్ కాలనీలో తీవ్రరూపం దాల్చగా, రాబోయే రోజుల్లో సమీపంలోని రాఘవేంద్ర కాలనీ తదితర ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నిపుణుల బృందంతో భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి, దీర్ఘకాలిక పరిష్కారం తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నీరు జీవానికి ఆధారం అదే కలుషితమైతే జీవనం సంక్షోభంలో పడుతుంది. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనల చేపడతామని హెచ్చరించారు.

# కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక







భద్రాద్రి కొత్తగూడెం.22 మార్చి (నగర నిజం) : కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఆదివారం నాడు కొత్తగూడెం భజన మందిర్ సెంటర్లో ఉన్న పద్మశాలి కళ్యాణమండపంలో ఎన్నికల కన్వీనర్ పుట్టా శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.అధ్యక్షులుగా వేముల ప్రసాద్ ఉపాధ్యక్షుడుగా ఇమంది ఉదయ్ కుమార్ కార్యదర్శిగా మాచర్ల శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మాదాసి మాధవ్ రావు ట్రెజరర్ గా కేదాసి నవీన్ ఈసీ మెంబర్లుగా వేముల మధుకర్ సామంతుల నరేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలుఆముదాల వెంకటనరసయ్య , మోతుకూరి ధర్మారావు , కనుకుంట్ల కుమార్, భోగా నారాయణ , చిప్ప శ్రీనివాస్ ఐకి సత్యనారాయణ ఇమంది ప్రసాద్, రాము, హరి కృష్ణ, రాజ్ భరత్ గణేష్ అభినందనలు తెలియజేశారు. ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని పద్మశాలి సంఘ పెద్దలందరూ నూతన కమిటీని కోరారు.



# తల్లి శవం వద్ద రాత్రంతా మూడేళ్ల చిన్నారి రోధన

**షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్య**

**మృతురాలు రంగారెడ్డి గూడకు చెందిన పోతుల శోభారాణి**

**నర్సింహులుతో శోభారాణికి వివాహేతర సంబంధం**



షాద్ నగర్ 22 మార్చి (నగర నిజం) : ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన వివాదంలో మహిళ దారుణ హత్య గురైంది. స్థానికుల కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామపంచాయతీ రంగారెడ్డిగూడకు చెందిన పోతుల శోభారాణి (30) వివాహం మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ గ్రామానికి చెందిన రాజుతో పదేండ్ల క్రితం జరిగింది. వీరి వైవాహిక జీవితం కొన్నేండ్ల పాటు సాఫీగా సాగింది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన నర్సింహులుతో శోభారాణికి వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం భర్తకు తెలిసి ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో నెలరోజుల క్రితం శోభారాణి భర్త రాజును వదిలేసి పిల్లలతో కలిసి తల్లిగారింటికి వచ్చింది. అప్పటి నుంచి నర్సింహులు శోభారాణిని పెళ్లి చేసుకుంటానని కుల పెద్దలతో భర్తతో మాట్లాడాడు. దీంతో ఆగ్రహానికి గురైన భర్త రాజు శోభారాణిని శనివారం రాత్రి అత్యంత దారుణంగా చంపి రంగారెడ్డిగూడ- తంగడపల్లి రహదారిలో చెట్ల పొదల్లో పడేశాడు. ఆదివారం ఉదయం పొలానికి వెళ్లిన రైతు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మూడేళ్ల చిన్నారి తల్లి శవం వద్ద రాత్రంతా రోదిస్తూ గడపడం చూసిన గ్రామస్తులు కన్నీటి పర్యంతము య్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



# పెబ్బేరు సంత వివాదంపై ఎమ్మెల్యే మేఘారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు







వనపర్తి, 22 మార్చి (నగర నిజం) : పెబ్బేరు సంత వ్యవహారంలో ఎవరికి అన్యాయం జరగకుండా కోర్టును గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు.పెబ్బేరు సంతపై ఈగ కూడా వాలనీయకుండా కాపాడే బాధ్యత తనదేనని పేర్కొన్న ఆయన, గతంలో దోపిడీకి పాల్పడిన వారు నేడు నీతులు మాట్లాడడం విడ్డూరమని విమర్శించారు. ఈ వివాదం దేవాదాయ శాఖ, పూజారుల మధ్య కొనసాగుతోందని స్పష్టం చేశారు.వనపర్తి చరిత్రలో గత ఎమ్మెల్యేలందరూ ప్రజల మన్ననలు పొందగా, పదేళ్ల పాలనలో ఒక్క నాయకుడు మాత్రమే వివాదాస్పదంగా మారాడని ఆయన ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ప్రజలు అలాంటి నాయకత్వాన్ని తిరస్కరించారని అన్నారు.పెబ్బేరు సంత స్థలం శతాబ్ద కాలంగా వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన ఈనాం భూమిగా కొనసాగుతోందని తెలిపారు. 1973లో వచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం సుమారు 30 ఎకరాలకు పైగా భూమి దేవాలయానికి కేటాయించబడిందని చెప్పారు. ఈ ఆదాయంతో పూజారుల జీవనం సాగుతుందని వివరించారు.గతంలో ప్రశాంతంగా సాగిన సంతను కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం వివాదాస్పదం చేశారని విమర్శించారు. సంత స్థలాన్ని దోచుకునే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. గిఫ్ట్ డీడ్ పేరుతో సరైన విధానం పాటించకుండా భూమి బదిలీలు జరిపారని అన్నారు.సంత స్థల సమస్య పరిష్కారానికి తానే ముందుకు వచ్చి పూజారులతో చర్చలు జరిపినట్టు చెప్పారు. కోర్టులో కేసు కొనసాగుతున్నందున తుది నిర్ణయం వచ్చే వరకు ఎవరూ జోక్యం చేసుకోకుండా కాపాడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం కలెక్టర్ స్థాయిలో ప్రత్యామ్నాయ భూమి కేటాయింపుపై చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. సుమారు 22 కోట్ల రూపాయల విలువ గల భూమి విషయంలో కోర్టు తీర్పు ఆధారంగా తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.సంత పరిరక్షణ కమిటీ సుప్రీంకోర్టులో కేసు నడుపుతోందని, చివరివరకు సంతను కాపాడుతామని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు చేస్తే అన్ని ఆధారాలు బయటపెడతామని హెచ్చరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారికి బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కొత్త పెన్షన్ల మంజూరు వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే సమాజం గుర్తిస్తుంది



అన్నారం, 22 మార్చి (నగర నిజం) : ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో భావించి చిత్తశుద్ధితో పనిచేస్తే సమాజం తప్పక గుర్తిస్తుందని బహుజన రచయిత డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్ తెలిపారు. అన్నారం తాండ ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన చుక్క శేఖర్ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 2001 నుండి 2009 వరకు అన్నారం ప్రాథమిక పాఠశాలలో సేవలందించిన చుక్క శేఖర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఆ కాలంలో చదివిన పూర్వ విద్యార్థులు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్ మాట్లాడారు.రెండు దశాబ్దాల క్రితం విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య స్నేహపూర్వక, గౌరవప్రదమైన సంబంధాలు ఉండేవని, ఉపాధ్యాయుడి పట్ల సమాజంలో మంచి అభిప్రాయం ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ప్రభావంతో అలాంటి వాతావరణం కొంత తగ్గిందన్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా ఉపాధ్యాయుడి స్థానం ఎప్పటికీ చెరిగిపోదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాలమూరు సహాయ ప్రొఫెసర్ సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నమ్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆత్మకూరులో కట్టుదిట్టమైన వాహన తనిఖీలు



ఆత్మకూరు, 22, మార్చి (నగర నిజం) : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని జూరాల జంక్షన్ వద్ద ఆదివారం ఎస్సై జయన్న ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి పత్రాలు లేకుండా, ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్న ఆటోలను ఆపి పరిశీలించారు. ముఖ్యంగా మట్టి, ఇసుక రవాణా చేసే వాహనాలు తప్పనిసరిగా సంబంధిత అనుమతులు చూపించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై జయన్న మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాకుండా ప్రజల ప్రాణ భద్రత కోసం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనదారు నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరని చెప్పారు. వాహనం నడపడం ఒక బాధ్యతగా భావించి నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు.హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం వంటి జాగ్రత్తలు ప్రమాద సమయంలో ప్రాణాలను రక్షిస్తాయని, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, ఓవర్‌లోడ్ ప్రయాణం చేయడం ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. చిన్నారులకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల నిర్లక్ష్యంగా మారి ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు.పోలీసులు చలానాలు విధించడం కోసం కాకుండా ప్రజల ప్రాణాలను రక్షించేందుకు పనిచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. బాధ్యతాయుత డ్రైవింగ్‌తో సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్సై జయన్న అన్నారు.

